ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 134 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 23 ఆగస్టు 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# మెట్రో రెండో దశలో సరికొత్త హంగులు

**ఓచోట 'డబుల్ డెక్', మరోచోట భూగర్భ మార్గం**

**మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశలో పలు ప్రత్యేకతలు, సవాళ్లు**

**హకీంపేట విమానాశ్రయం సమీపంలో భూగర్భ మెట్రో మార్గం**

**మదీనాగూడ, చందానగర్ మధ్య 1.2 కి.మీ పొడవైన డబుల్ డెక్**

**మెట్రో రెండో దశలో హకీంపేట విమానాశ్రయం సమీపంలో భూగర్భ మార్గం**

**హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ ప్రత్యేకతలు, సవాళ్లతో కూడుకున్నది. ఈ మార్గం సంక్లిష్టమైన రైల్వే క్రాసింగ్‌లు, ఫ్లైఓవర్లు, హైటెన్షన్ విద్యుత్ లైన్లు, విమానాశ్రయ ప్రాంగణాల గుండా వెళ్లాల్సి ఉంటుంది. జేబీఎస్ నుంచి శామీర్‌పేట కారిడార్‌లో హకీంపేట విమానాశ్రయం రన్‌వే కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు హెచ్ఎండీఏ ప్రణాళిక చేసిన హైవే టన్నెల్ వెంబడి 1.65 కి.మీ మేర భూగర్భ మెట్రో మార్గాన్ని ప్రతిపాదించారు. అదేవిధంగా నాగోల్ టూ శంషాబాద్ మార్గంలో విమానాశ్రయం సమీపంలో 1.6 కి.మీ భూగర్భ మెట్రో విభాగాన్ని ..మిగతా 2లో




### గచ్చిబౌలిలో కుప్పకూలిన
# ఏడంతస్తుల భవనం

**ఇద్దరు మృతి..మరొకరికి తీవ్ర గాయాలు**

**హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. అయితే, నాలాను ఆనుకుని 50 గజాల్లో అక్రమం గా ఈ భవనాన్ని నిర్మించారు. ఈ నిర్మాణం కూలిన పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై శకలాలు పడ్డాయి. భయంతో పక్కనే ఉన్న హాస్టల్లోకి విద్యార్థులు పరుగులు తీశారు. ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ పానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో ..మిగతా 2లో



### తెలంగాణలో విద్యావ్యవస్థ పటిష్టతకు
# కేంబ్రిడ్జ్ సహకారం

## యూనివర్సిటీ ప్రతినిధులతో సీఎం రేవంత్ చర్చలు

- **కేంబ్రిడ్జ్, లండన్ వర్సిటీలను సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి**
- **విద్య, పరిశోధనల్లో భాగస్వామ్యంపై చర్చ**
- **లండన్ కేంబ్రిడ్జ్, లండన్ వర్సిటీలను సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి బృందం**
- **విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యంపై కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో చర్చ**
- **హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని కోరిన సీఎం బృందం**



**లండన్ ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

లండన్‌లోని ప్రఖ్యాత కేంబ్రిడ్జ్, లండన్ వర్సిటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యంపై కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో సీఎం చర్చించారు. హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని కోరారు. యువపారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఇరువర్గాలు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్ర మానికి మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ జయేశ్ రంజన్‌లు హాజరయ్యారు. మరోవైపు సీఎం రేవంత్ పర్యటనకు కేంద్రం నో చెప్పడాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక ..మిగతా 2లో

### 22ఎ నిషేధిత జాబితా పేరుతో
# వేధింపులు

**ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది**

**ఉప్పల్ బాధితులతో హరీష్ రావు**

**హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ఎ బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీశ్‌రావు ..మిగతా 2లో



# దానం నాగేందర్ అనర్హత పిటిషన్





## తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. సెప్టెంబర్ 16వ తేదీన తుది తీర్పు ఇవ్వనున్నట్లు జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ధర్మాసనం శనివారం వెల్లడించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్‌ను కొట్టివేస్తూ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ నాయకులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణలో భాగంగా, దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ కూడా చేశారని బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు కె.వివేక్ రెడ్డి, గండ్ర మోహన్ రావు

# నాలుగేళ్ల లోపు చిన్నారుల మందులపై కేంద్రం ఆంక్షలు

- **క్లోర్‌ఫెనిరమైన్, ఫినైల్‌ఫ్రైన్ ఉన్న ఎఫ్‌డీసీ మందులకు ఇది వర్తింపు**
- **మందుల లేబుల్‌పై హెచ్చరిక తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశం**
- **నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం**
- **ఈ మందుల తయారీ, అమ్మకాలు, పంపిణీపై పరిమితులు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్ల లోపు చిన్నారులకు క్లోర్‌ఫెనిరమైన్ మలేట్, ఫినైల్‌ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్‌తో కూడిన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్‌డీసీ) ఔషధాల వాడకంపై కేంద్రం ఆంక్షలు విధించింది. ఈ ఔషధాల తయారీ, విక్రయాలు, పంపిణీని పరిమితం చేస్తూ ..మిగతా 2లో



## తెలంగాణ పోలీస్ అకాడమీలో రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి

# 157వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 22(ప్రభాత ఉదయం)**

రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి 157వ జయంతి వేడుకలు రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో అకాడమీ అధికారులు మరియు ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ ప్రాంగణంలోని రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి విగ్రహానికి అకాడమీ అధికారులు, ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ వ్యవస్థకు వెంకట రామిరెడ్డి ఆదర్శంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ... రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి పేరు తెలంగాణ పోలీస్ అకాడమీకి, మొత్తం పోలీస్ వ్యవస్థకు నిరంతర స్ఫూర్తినిస్తోందని అన్నారు. పేదలు, బలహీన వర్గాల ప్రజలకు వెంకట రామిరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని, పోలీస్ సేవలకు ఆయన ఒక నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శిక్షణార్థుల సంక్షేమం కోసం ఆయన ఏర్పాటు చేసిన నిధి ద్వారా శిక్షణార్థుల పట్ల ఆయనకున్న శ్రద్ధ, దూరదృష్టి స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఆయన పేరుతో తెలంగాణ పోలీస్ అకాడమీని మరింత అభివృద్ధి చేసుకోవడం గర్వకారణమని, భవిష్యత్ పోలీస్ అధికారులకు ఆయన జీవితం, సేవలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

**విద్యారంగంలో విశేష సేవలు**

ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు కొండ లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ, రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని





తెలిపారు.

విద్య ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేసేందుకు అనేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసి, ఎంతోమందికి విద్యావకాశాలు కల్పించిన ఆయన సేవలను కొనియాడారు. సమాజ సేవ, విద్యాభివృద్ధి, ప్రజాసేవలో ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు....

**వెంకట రామిరెడ్డి పోలీసింగ్ శైలి ఆదర్శనీయం**

రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ తిరుపతి రెడ్డి రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి బాల్యం, ఆయన ఎదిగిన తీరు, పోలీస్ శాఖలోకి వచ్చిన విధానం తదితర అంశాలను వివరించారు.

నిజాం కాలంలో హైదరాబాద్ కొత్వాల్‌గా ఆయన నిర్వహించిన బాధ్యతలు, ప్రజలతో ఆయన వ్యవహరించిన తీరు, పోలీసింగ్‌లో ఆయన అనుసరించిన ప్రత్యేక విధానాన్ని వివరించారు. ప్రజల భద్రత, సంక్షేమం, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఆయన అందించిన పోలీస్ సేవలు నేటి పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.

ప్రస్తుత పోలీస్ అధికారులు, శిక్షణార్థులు రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

**ప్రత్యేక అతిథులకు జ్ఞాపికలు**

కార్యక్రమం అనంతరం ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు కొండ లక్ష్మీకాంతరెడ్డి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ తిరుపతి రెడ్డిలకు తెలంగాణ పోలీస్ అకాడమీ తరపున జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, నరహరి, డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు, కృష్ణ, తోట శ్రీనివాసులు, తిరుపతి, జగదీశ్వర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, అకాడమీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ జయంతి కార్యక్రమం ఘనంగా విజయవంతమైంది.

---

## తెలంగాణలో విద్యావ్యవస్థ పటిష్టతకు

# కేంబ్రిడ్జ్ సహకారం

**మొదటి పేజీ తరువాయి...**

వ్యవస్థకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు లండన్‌లోని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగం ఆసక్తి చూపింది. భాగస్వామ్య ఒప్పందం చేసుకునేందుకు లివర్‌పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్ రానుంది. లండన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి : లండన్‌లోని ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజీని సీఎం సలహాదారు రామకృష్ణారావు సందర్శించారు. ఇంపీరియల్ కాలేజీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, అమాండా వోల్తుయిజెన్, దక్షిణాసియా సీనియర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీతో రామకృష్ణారావు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో షార్ట్ టర్మ్ కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామని అమాండా తెలిపారు. పరిశోధన రంగంలో భాగస్వామ్యం విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై కూడా తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి చూపారు. డిసెంబరులో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను రామకృష్ణారావు ఆహ్వానించారు.

కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటోంది : సీఎం



రేవంత్ రెడ్డి లండన్ పర్యటన రేపటితో పూర్తవ్వనుంది. ఆయన అమెరికా పర్యటనకు కేంద్రం నో చెప్పడంతో లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు. పెట్టుబడుల కోసం వెళ్లే పర్యాటనలను అడ్డుకోవడం ముమ్మాటికీ అన్యాయమేనని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ పెద్దలు తమకు కావాల్సిన వారికి అనుమతి ఇస్తారని, తెలంగాణ సీఎంకు మాత్రం విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు.

అమెరికాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, పెట్టుబడులు వస్తే తెలంగాణతో పాటు దేశానికి కూడా లాభమేనన్నారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి పర్యటనలను అడ్డుకుంటోందని ఖర్గే ఆరోపించారు. ముఖ్యమంత్రులు వెళ్లి పెట్టుబడులు తెస్తారనే భయం వారిలో ఉందన్నారు. అన్నీ తమ ద్వారా జరగాలనేది కేంద్రం సంకుచిత ఆలోచన అని ఖర్గే విమర్శించారు.

లండన్ యూనివర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్ : హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు లండన్ యూనివర్సిటీ ప్రతినిధులు సీఎంకు తెలిపారు. లండన్ యూనివర్సిటీ ప్రతినిధులు అక్కడి సెనేట్ హౌస్‌లో సీఎం రేవంత్ రెడ్డి బృందంతో చర్చించింది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ ప్రతినిధి బృందాలు కూడా పాల్గొన్నాయి. యూనివర్సిటీకి చెందిన వివిధ స్కూళ్లు, విభాగాల ద్వారా ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు అందించేలా హైదరాబాద్‌లో క్యాంపస్‌ను ఏర్పాటుకు యోచిస్తున్నట్టు యూనివర్సిటీ ప్రతినిధులు వివరించారు.

లండన్ యూనివర్సిటీకి చెందిన వివిధ విద్యా విభాగాలను ఒకే అకడమిక్ ఫెడరేషన్‌గా అనుసంధానించే విధంగా ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయని చెప్పారు. అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించినందున.. సీఎం రేవంత్‌రెడ్డి లండన్ పర్యటన ఇవాళ ముగించుకొని హైదరాబాద్ బయలుదేరనున్నారు. సీఎం సలహాదారు రామకృష్ణరావు, ప్రత్యేక సీఎస్ జయేష్ రంజన్ తదితరులు అమెరికా వెళ్లి హార్వర్డ్, ఎంఐటీ, నార్త్ ఈస్టర్న్, వర్జీనియా టెక్ వంటి ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి పలు ఎంవోయూలు చేసుకోనున్నారు.


---

## 22ఎ నిషేధిత జాబితా పేరుతో

# వేధింపులు

**మొదటి పేజీ తరువాయి...**

మండిపడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమిషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22ం భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి మీ సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న



బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ం నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.




## నాలుగేళ్ల లోపు చిన్నారుల మందులపై

# కేంద్రం ఆంక్షలు

**మొదటి పేజీ తరువాయి...**

నోటిఫికేషన్ విడుదల చేసింది. సాధారణంగా జలుబు, దగ్గు, అలర్జీ వంటి సమస్యల నివారణకు వాడే ఔషధాలలో ఈ కాంబినేషన్‌ను వినియోగిస్తారు. ఇకపై ఈ మందుల లేబుల్స్, ప్యాకేజీలపై "ఈ ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్‌ను నాలుగేళ్ల లోపు పిల్లలకు ఇవ్వరాదు" అనే హెచ్చరికను తప్పనిసరిగా ముద్రించాలని ఔషధ తయారీ సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. నిపుణుల కమిటీ, డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డీటీఏబీ) చేసిన సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

గతంలో 2025 ఏప్రిల్ 15న ఈ సమ్మేళనాలు కలిగిన కొన్ని ఎఫ్‌డీసీ మందులపై మాత్రమే ప్రభుత్వం ఇలాంటి ఆంక్షలు విధించగా, తాజా ఉత్తర్వుల ద్వారా ఈ నిబంధనను అన్ని రకాల ఫార్ములేషన్లకు వర్తింపజేసింది. నాలుగేళ్ల లోపు చిన్నారులపై ఈ మందులు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని, వీటికి బదులుగా సురక్షితమైన ప్రత్యామ్నాయ ఔషధాలు అందుబాటులో ఉన్నాయని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940లోని సెక్షన్ 26ఏ కింద కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

---



## మెట్రో రెండో దశలో

# సరికొత్త హంగులు

ప్రతిపాదించారు. మదీనాగూడ, చందానగర్ మధ్య 1.2 కి.మీ పొడవైన డబుల్ డెక్‌లో ఫ్లైఓవర్, రెండో ఎలివేటెడ్ మెట్రో వెళ్లేలా డిజైన్ చేశారు.

శంషాబాద్ విమానాశ్రయానికి సంబంధించి కార్గో విమానాశ్రయ స్టేషన్లతో పాటు విమానాశ్రయ ప్రాంగణంలోనే మెట్రో డిపో ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నాయి. దీనికి ఆమోదం తెలపాలని మెట్రో అధికారులు పౌర విమానయాన శాఖను కోరారు. బేగంపేట విమానాశ్రయ రన్‌వే చుట్టూ ఉన్న 'ఫన్నెల్ జోన్'లో ఎత్తుకు సంబంధించిన పరిమితులు ఉన్నాయి. అందువల్ల శామీర్‌పేట, మేడ్చల్ మెట్రో కారిడార్లను తక్కువ ఎత్తులో నిర్మించేలా ప్రణాళిక చేశారు. ఈ మార్గాలకు అనుమతి కావాలని కోరారు.

రైల్వే క్రాసింగ్‌లు : మెట్రో మార్గం ఫలక్‌నుమా, ఆరాంఘర్, శంషాబాద్, గుండ్లపోచంపల్లి, లోతుకుంట, అల్వాల్ వద్ద రైల్వే ట్రాక్‌లను దాటాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి దక్షిణ మధ్య రైల్వే నుంచి ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం లభించింది. అయితే సుచిత్ర ప్రాంతానికి సంబంధించిన అనుమతి ఇంకా పెండింగ్‌లో ఉంది.

జాతీయ రహదారి మార్గాలు : చీఎ-65 (మదీనాగూడ నుంచి పటాన్‌చెరు వరకు, చింతలకుంట నుంచి హయత్ నగర్ వరకు) చీఎ-44 (ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు, బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ వరకు) వెంబడి మెట్రో పిల్లర్ల నిర్మాణానికి సంబంధిత అధికారులు 'రైట్ ఆఫ్ వే' అనుమతులను మంజూరు చేయాల్సి ఉంది.

కేంద్రం వాటా : రూ.6,666 కోట్లు (17%)
రాష్ట్రం వాటా : రూ.11,933 కోట్లు (31%)
రుణాలు : రూ.19,996 కోట్లు (52%)

వివిధ కార్పొరేషన్ల పరిధిలో విస్తరణ : ప్రతిపాదిత రెండో దశ మార్గం జీహెచ్ఎంసీ పరిధిలో 36.5 కి.మీ, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 24.9 కి.మీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 41.3 కి.మీ మేర విస్తరించి ఉంది. ఇంకా 'రైట్ ఆఫ్ వే' అనుమతులను వేగవంతం చేయాలని మెట్రో రైలు అధికారులు హెచ్ఎండీఏ కంటోన్మెంట్ బోర్డును కోరారు.

ప్రతిపాదన వివరాలు :
కారిడార్లు: 7
దూరం: 122.9 కి.మీ
స్టేషన్లు: 86
ప్రాజెక్ట్ వ్యయం: రూ.38,595 కోట్లు
ప్రయాణికులు: 12.42 లక్షలు



## దానం నాగేందర్ అనర్హత పిటిషన్

**మొదటి పేజీ తరువాయి...**

కోర్టుకు వివరించారు. పార్టీ మారినట్టు అన్ని ఆధారాలు ఉన్నా స్పీకర్ అనర్హత పిటిషన్ కొట్టివేశాడని వెల్లడించారు. తాను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని ఫిరాయింపు ఎమ్మెల్యేల తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఇరు వర్గాల వాదనలు విని తుది తీర్పును రిజర్వ్ చేస్తూ, సెప్టెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.

## గచ్చిబౌలిలో కుప్పకూలిన

# ఏడంతస్తుల భవనం

**మొదటి పేజీ తరువాయి...**

టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రమంగా బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాల నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. అయిన హైడ్రా, సీఎంసీ సిబ్బంది పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గణేష్ శోభాయాత్ర జరిగే బాలాపూర్ నుంచి ఇంజన్ బౌలి వరకు రోడ్డు ను పరిశీలించిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, అధికారుల బృందం

**నిమజ్జనం జరిగే పత్తికుంట, పల్లె చెరువు, రాజన్న బావి, కిస్మత్ పూర్ మూసి, పీరంచెరువు ప్రాంతాల సందర్శన**

**గణేష్ నిమజ్జనోత్సవాలకు రూ. 10 కోట్లు మంజూరు... సివిల్ వర్క్స్ కు మరో రూ.10 కోట్లు : రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**




రాజేంద్రనగర్ పత్తికుంట ను సందర్శించిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఈ నరేందర్ గౌడ్, రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి తో పాటు ఇతర అధికారులు



పాత నగరంలో పర్యటిస్తున్న జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి బృందం

**బుద్వేల్ , ఆగస్టు 22 (ప్రభాత ఉదయం) : :**

గణేష్ నిమజ్జనోత్సవాల ఊరేగింపు సాగే బాలాపూర్ నుంచి చాంద్రాయణగుట్ట, ఫలక్ నుమా మీదుగా ఇంజన్ బౌలి వరకు ఉన్న రహదారి ని, రోడ్డులో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను, కరెంటు తీగెలను చూస్తూ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, అధికారుల బృందం పరిశీలించారు. నిమజ్జన ఊరేగింపు ర్యాలీ సందర్భంగా చేపట్టాల్సిన పనులు సకాలంలో చేయడానికి ఈ పర్యటన కొనసాగింది. అక్కడి నుంచి ఇది కాదురా బృందం రాజన్న బావిని సందర్శించారు. రాజన్న బావిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి నిమజ్జనానికి అనుకూలంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్కడి నుంచి పల్లె చెరువు చేరుకొన్నారు. పల్లె చెరువు వద్ద క్రేన్ ల ఏర్పాటు, విద్యుత్ లైట్ల ఏర్పాటు, గుర్రపు డెక్క తొలగింపు, ఊరేగింపు కు రోడ్డు అనుకూలంగా చేయడం తదితర పనులపై ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ సమీపంలో ఉన్న పత్తి కుంట (హనుమాన్ సాగర్) ను సందర్శించారు. పత్తి కుంట లో వేల సంఖ్యలో వినాయక నిమజ్జనాలు జరిగే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్రేన్ ల ఏర్పాటుతో పాటు, విద్యుత్ లైట్లు, పారిశుధ్య నిర్వహణ బాగుండేలా చూడాలన్నారు. అక్కడి నుంచి కిస్మత్ పూర్ మూసి వద్ద ఏర్పాటు చేయనున్న నిమజ్జన ఏర్పాట్లపై పరిశీలన చేశారు. ఆ పీరం చెరువు ను పరిశీలించారు.

**నిమజ్జనోత్సవాలకు రూ.10 కోట్ల తో పనులు:**

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో సెప్టెంబర్ 14న నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి, నిమజ్జనోత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. క్రేన్లు , విద్యుత్ లైట్ల ఏర్పాటు, ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులు గుర్రపు డెక్క తొలగించడం ఇలా వివిధ పనులను చేపట్టడానికి ఈ నిధులను ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జనం జరిగిన అనంతరం వ్యర్థాలను తొలగించడం జరుగుతుందన్నారు. నిమజ్జనం ఊరేగింపు సాగే ప్రధాన రహదారులతో పాటు బస్తీలు, కాలనీలలో కూడా రోడ్లను వేయడానికి మరో రూ. 10 కోట్ల పనులకు అనుమతులు తీసుకున్నామన్నారు.

**చెరువు లలో గుర్రపు డెక్క ను తొలగిస్తున్నాం :**

మీరాలం చెరువు తో పాటు బాలాపూర్ చెరువు, శివరాంపల్లి శిలాన్ చెరువు, పల్లె చెరువు లలో ఉన్న గుర్రపు డెక్క ను తొలగిస్తున్నాం అని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ నరేందర్ గౌడ్, ఈ ఈ వెంకట శేషయ్య, డిప్యూటీ కమిషనర్ లు బి సురేందర్ రెడ్డి, పాపయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.



తిమ్మా రెడ్డి ని పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి

## విద్యుత్ షాక్‌కు గురైన తిమ్మారెడ్డికి పరామార్శ

**బుద్వేల్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

హైదర్గూడ లో ఆదివారం ఉదయం పూలు విక్రయించే తిమ్మారెడ్డి అనే వ్యక్తి విద్యుత్ షాక్ కు గురయ్యాడు. పూలు విక్రయిస్తున్న ప్రాంతంలో విద్యుత్ స్థంబం ఉంది. ఆ స్థంబం విద్యుత్ హై టెన్షన్ వైర్ల కు పక్కనే ఉంది. తిమ్మారెడ్డి స్థంబం పక్కన పూల విక్రయాలు చేస్తుండగా విద్యుత్ షాక్కు గురయ్యాడు. 'స్పృహ తప్పి పడి పోయిన ఆయనను స్థానికులు ఆసుపత్రికి తరలించగా ఆయన కోలుకున్నాడు. స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అం దజేయడంతో సిబ్బంది వచ్చి కరెంటు ను ఆపివేసి కరెంటు షాక్ ఎందుకు జరిగింది అనే కోణంలో పరిశీలన చేశారు. గాయపడ్డ తిమ్మారెడ్డి ని బీజేపీ సీనియర్ నాయకులు ఎన్ మల్లారెడ్డి పరామర్శించారు.



రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ ఇస్తున్న అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య


## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలి: ఇన్స్‌పెక్టర్ ఎ సీతయ్య

**బుద్వేల్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

రౌడీ షీటర్లు సత్ప్రవర్తన తో జీవించాలని, ఎలాంటి గొడవ లకు పాల్పడవద్దని అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ ఎ సీతయ్య అన్నారు. శనివారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 20 మంది రౌడీ షీటర్లను ఆయన పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మిలాద్ ఉన్ నబీ, గణేశ్ ఉత్సవాలు వస్తున్న నేపథ్యంలో ప్రతి రౌడీ షీటర్ల కదలిక పై నిఘా ఉంటుందని గుర్తు చేశారు. ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చినా, తమకు ఎవరైన ఫిర్యాదు చేసినా అట్టి రౌడీ షీటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తన తో మెలగాలని సూచించారు.

## నేడు గగన్ పహడ్ సెక్షన్ పరిధిలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

**రాజేంద్రనగర్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**



గగన్ పహడ్ సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఈ నెల 23న ఉదయం 11 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అం తరాయం ఉంటుందని ఏఈ పి హర్షవర్ధన్ ఓ ప్రకటన లో తెలిపారు. గగన్ పహడ్ 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని ఆస్ఈసీ 11 కేవీ ఫీడర్, 11కేవీ గోల్డ్ డ్రాప్ ఫీడర్, 11కేవీ సాతంరాయి ఇండస్ట్రీయల్ ఫీడర్, 11కేవీ మీనాక్షి ఫీడర్, 11 కేవీ మీనా కెమికల్ ఫీడర్ పరిధిలో కరెంటు సరఫరా లో అంతరాయం ఉంటుందన్నారు. దాని ప్రకారం గ్రీన్ సిటీ, జల్ పల్లి , శివాజీ నగర్, ఆర్ సీ, బుద్వేల్ రైల్వే స్టేషన్, పరివార్ దాబా, ప్రెస్టీజ్, డైమండ్ కాంటా, సాయి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, బలహీన వర్గాల కాలనీ, బాసిరెడ్డి కాలనీ, సాతమ్రాయ్ ఇండస్ట్రీయల్, మీనాక్షి పేపర్ ఇండస్ట్రీ, సాతమ్రాయ్ మెయిన్ రోడ్డు విలేజ్, ఇండస్ట్రీయల్ ఏరియా, పుకట్ నగర్ మొదలైన ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదన్నారు. ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని ఏఈ పి హర్షవర్ధన్ తెలిపారు.



## హజ్రత్ అచ్చుమియా దర్గా 580వ ఉర్స్ ఉత్సవాల్లో పాల్గొన్నబీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఆగస్టు22(ప్రభాత ఉదయం)**

శాస్త్రిపురం డివిజన్ పరిధిలోని హాసన్‌నగర్‌లో హజ్రత్ అచ్చుమియా దర్గా 580వ ఉర్స్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దర్గాను ప్రత్యేకంగా అలంకరించి భక్తుల కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.ఉర్స్ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పి.కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై హజ్రత్ అచ్చుమియా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.అనంతరం ఉర్స్ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు,దర్గా నిర్వాహకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... దర్గాలు మత సామరస్యానికి,సోదరభావానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, ప్రాంతంలో ప్రశాంత వాతావరణం నెలకొనాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఉర్స్ ఉత్సవాల సందర్భంగా దర్గాకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సులేమాన్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ జహీరుద్దీన్,శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షుడు ముక్రమ్ ఖాన్,మాజీ కౌన్సిలర్,బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, సీనియర్ నాయకులు సాదిక్ బిన్ యూసుఫ్,షేక్ నయీమ్,ఫెరోజ్,నజీబ్,జాఫర్,దస్తగిర్, అబ్దుల్ రెహమాన్,సయ్యద్ అమీర్, ఇబ్రహీం,మొహమ్మద్ హుస్సేన్,మహబూబ్, సుభాన్,ఖలీల్,కరీమ్ తదితర బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కిషన్‌బాగ్ పార్కులో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలి

**రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు**

**రాజేంద్రనగర్,ఆగస్టు22(ప్రభాత ఉదయం)**

ఎన్.ఎం.గూడలోని కిషన్‌బాగ్ పార్కులో నెలకొన్న వీధి దీపాల సమస్యను వెంటనే పరిష్కరించి,పార్కు ప్రాంగణం,చుట్టుపక్కల ప్రాంతాల్లో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని కోరారు.పార్కులో సుమారు 20నుంచి 22వీధి దీపాలు ఉన్నప్పటికీ భూగర్భ విద్యుత్ కేబుల్ దెబ్బతినడంతో గత కొన్ని నెలలుగా అవి వెలగడం లేదని తెలిపారు.దీంతో రాత్రి వేళల్లో పార్కు చీకటిమయంగా మారి,అనధికార వ్యక్తుల ప్రవేశం,అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో కిషన్‌బాగ్ పార్కు యువత,వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని,ఉదయం,సాయంత్రం వేళల్లో స్థానికులు నడకకు వచ్చి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని వినియోగించుకునేవారని పేర్కొన్నారు.వీధి దీపాలు పనిచేయకపోవడంతో ప్రజలు పార్కుకు రావడం తగ్గిపోయిందని,దీంతో పార్కు పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్నాయని తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని వీధి దీపాలను మరమ్మతు చేయాలని కోరారు.పార్కులో వెలుతురు సౌకర్యం కల్పిస్తే అక్రమ,అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంతో పాటు స్థానిక ప్రజలు తిరిగి పార్కును వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ సమస్యపై గతంలోనే 2025మార్చి24న ఫూల్‌బాగ్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయ కార్యనిర్వహణ ఇంజినీర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిశీలించి,వీధి దీపాల మరమ్మతులతో పాటు హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి పార్కును ప్రజలకు సురక్షితంగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.




## మతి స్థిమితం లేని మహిళను కుమారునికి అప్పగించిన పోలీసులు

**బుద్వేల్, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

మతి స్థిమితం లేని ఓ మహిళ శనివారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని నివాసాలలోకి వెళ్లగా స్థానికులకు పోలీసులకు సమాచారం అందించారు. స్పందన టీమ్ పోలీసులు వెం టనే శివరాంపల్లి కి చేరుకుని మతి స్థిమితం లేని మహిళ ను అత్తాపూర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. తన పేరు చంద్రకళ అని భర్త పేరు జనార్ధన్ అని, హైదరగూడ లో నివాసం ఉంటానని తెలుపడంతో హెడ్ కానిస్టేబుల్ కె క్రిష్ణ ను ఆమె చెప్పిన అడ్రస్ కు పంపిం చారు. అక్కడ చంద్రకళ కుమారుడు బి సాయి కిరణ్ ఉండటంతో ఆయన కు సమాచారం అందజేసి ఇన్స్పెక్టర్ ఎ సీతయ్య చంద్రకళ ను ఆమె కుమారుడు బి సాయి కిరణ్ కు అప్పగించారు. ఈ సంఘటన లో వెంటనే స్పందించిన స్పందన టీమ్ పోలీసులకు అభినందనలు తెలియజేశారు.

# కొత్వాల్ రాజా బహదూర్ వెంకట్ రామ్ రెడ్డికి ఘన నివాళి



రాణి పేట చౌరస్తాలో రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పిస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు







కొత్తకోట పట్టణ కేంద్రంలో రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పుష్పాంజలు ఘటిస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు.

## కొత్తకోటలో ఘనంగా కొత్వాల్ జయంతి వేడుకలు

**కొత్వాల్ సేవలు నేటి యువత కు స్ఫూర్తిదాయకం**

**కొత్తకోట, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

కొత్వాల్ రాజ బహుదూర్ వెంకట రామారెడ్డి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొత్తకోట మండల, పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు. శనివారం కొత్తకోట రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో వేముల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కొత్తకోట చౌరస్తాలో హైదరాబాదు నగర తొలి కొత్వాల్, విద్యాప్రదాత ప్రాముఖ సామాజిక సేవకులు రాజా బహుదూర్ వెంకట్రాం రెడ్డి 158 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.రెడ్డి బంధువులతో పాటు వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.నిజాం కాలపు కొత్వాల్ రాజ బహుదూర్ వెంకట్రాంరెడ్డి జీవిత విశేషాల గురించి సేవల గురించి కొత్వాల్ ఆశయాలను నేటి యువత స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయవలసిన అవసరం ఉంది అని వ్యక్తులు కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల రైతు కుటుంబాల నుంచి ఉన్నంత విద్య కోసం నగరాలకు వచ్చే పేద విద్యార్థులకు వసతి కల్పించడం ఎంతటి పెద్ద సమస్యను రాజబాబు వెంకట్రాం రెడ్డి ఆనాడే గుర్తించారు. ఆర్థిక ఇబ్బందుల్లో కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే గొప్ప సంకల్పంతో రెడ్డి హాస్టల్ లో నిర్మాణానికి ఆయన ఆనాడే శ్రీకారం చుట్టారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్వాల్ రాజా బుబహదూర్ వెంకట్రామ్ రెడ్డి జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సునీత పల్లవి , చెన్నకేశవరెడ్డి, మొద్దు హనుమంతు రెడ్డి, దాబా శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పి కృష్ణారెడ్డి, భరత్ భూషణ్, చంద్రశేఖర్ రెడ్డి, పెంటన్న యాదవ్,పి. మోహన్ రెడ్డి, బాబు రెడ్డి, గంగు బాల్ రెడ్డి, ఎం. బాలకృష్ణారెడ్డి,పి. నవీన్ రెడ్డి,పి. రాఘవేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గంగు మాధవరెడ్డి, మెగారెడ్డి, గాయత్రి శేఖర్ రెడ్డి, అమృత రెడ్డి, భానురెడ్డి, పాలెం రామచంద్రారెడ్డి, కొత్తూరు వెంకట్రాంరెడ్డి, నాగిరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రంగారెడ్డి, జగన్మోహన్ రెడ్డి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల 'మామూళ్ళ' కక్కుర్తి.. రాజకీయనాయకుని 'ఛత్రచ్ఛాయలు'..

# గాల్లో కలసిపోయిన రెక్కాడితేగానీ డొక్కాడని రెండు పేద ప్రాణాలు!



కూలిపోయిన భవనంలో నుండి మృతదేహాలను బయటకు తీస్తున్న అధికారులు..



ప్రమాదములు మృతి చెందిన కూలీల ఫోటోలు..




ప్రమాద వివరాలను వివరిస్తున్న ఆయన కమిషనర్ రంగనాథ్.

## అంజయ్యనగర్‌లో ఘోరం: 50 గజాల చిన్న స్థలంలో 7 అంతస్తుల అక్రమ నిర్మాణం..

## పని చేస్తుండగా కూలిన భవనం.. ఇద్దరు మధ్యప్రదేశ్ కూలీల మృతి

## పక్క అపార్ట్‌మెంట్ లో నివాసముంటున్న ఇద్దరికి తీవ్ర గాయాలు!

## మాదాపూర్ సర్కిల్ లో ప్రధాన అధికారి 'స్లాబుకో లక్ష' వసూళ్లు?

## ప్రమాదం జరిగితే ఆనవాళ్ళు లేని ప్రధాన అధికారి!

**శేరిలింగంపల్లి , ఆగష్టు 22, (ప్రభాత ఉదయం)**

లంచాలకు కళ్ళు మూసుకుపోయిన మున్సిపల్ అధికారులు, అధికారం పోయినా అక్రమార్కులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఓ మాజీ ప్రజాప్రతినిధి స్వార్థ రాజకీయాలు కలసి ఇద్దరు అమాయక కూలీల జీవితాలను శాశ్వతంగా బలితీసుకున్నాయి. గచ్చిబౌలి పరిధిలోని మాదాపూర్ సర్కిల్ అంజయ్య నగర్‌లో కేవలం 50 గజాల స్థలంలో, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఏడు అంతస్తుల భవనం శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ఒక్కసారిగా కుప్పకూలింది.

ఈ దారుణ ఘటనలో భవనంలో టైల్స్ పని చేసుకుంటున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మొహబత్ (34), ఉమేష్ (32) అనే ఇద్దరు పేద కూలీలు శిధిలాల కింద నలిగిపోయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాద ధాటికి పక్కనే ఉన్న వైట్ ఫీల్డ్ లోని 'జయదర్శిని రెసిడెన్సీ' అపార్ట్‌మెంట్ తీవ్రంగా దెబ్బతింది. సీ-బ్లాక్‌లోని 10 ప్లాట్లు ధ్వంసం కాగా, గదిలో విశ్రాంతి తీసుకుంటున్న రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి రమణారెడ్డి (75), ఆయన భార్య సంయుక్త కాంక్రీట్ వ్యర్థాలు పడి తీవ్రంగా గాయపడ్డారు. వారిని గచ్చిబౌలిలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**రాజకీయ బలం.. అధికారుల 'మామూళ్ల' బకాసురం!**

ఈ ప్రమాదం వెనుక నగరానికి ఖాళీ స్థలాలు కబ్జా చేసే ఘరానా బిల్డర్ సాజిద్ ఖాన్ అక్రమాలు, ఆయన వెనుక ఉన్న ఓ అధికార పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధి హస్తం ఉన్నట్లు స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది. పదవి ఊడినా కూడా సదరు మాజీ నాయకుడు తన వర్గానికి చెందిన అక్రమ బిల్డర్లను వెంటబెట్టుకుని, అధికారులను బెదిరిస్తూ ప్రభుత్వ, ప్రభుత్వేతర భూములను కబ్జా చేయిస్తున్నాడని స్థానికులు మండిపడుతున్నారు. అంతేకాకుండా, మాదాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన ఓ ప్రధాన అధికారి, (ఎస్ఆర్పీ) ల సహాయంతో ప్రతీ అక్రమ భవన నిర్మాణంలో ప్రతీ స్లాబ్‌కు రూ. 1 లక్ష వరకు లంచం దండుకుంటూ ఈ మరణ మృదంగాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భవనం కూలిపోయి ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా, పోలీసు యంత్రాంగమంతా ఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ చేస్తుంటే.. సంబంధిత వసూళ్ల అధికారి మాత్రం అక్కడ మొహం చూపించకపోవడం పలు అనుమానాలకు బలాన్ని చేకూరుస్తోంది.

**సీఎంసీ నిర్లక్ష్యంపై నివాసితుల ఆగ్రహం**

గత ఏడాది కాలం క్రితమే 50 గజాల స్థలంలో ఏడు అంతస్తులు నిర్మిస్తుంటే అధికారుల కళ్ళకు కనిపించలేదా?" అని జయదర్శిని రెసిడెన్సీ నివాసితులు పిర్యాదు చేయడం జరిగింది. గతంలో ఈ నిర్మాణం వల్ల తమ కాంపౌండ్ వాల్ దెబ్బతిన్నప్పుడే సీఎంసీ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా పైసల కక్కుర్తితో ఏ అధికారీ పట్టించుకోలేదని రామకృష్ణ అనే నివాసి ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం, ఉదయం వేళల్లో పిల్లలు ఆడుకునే సెట్‌బ్యాక్ ఏరియాలో మధ్యాహ్నం జరిగి ఉంటే ప్రాణ నష్టం అధికంగా ఉండేదని వాపోయారు. మధ్యాహ్నం కావడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

బిల్డర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారుల ప్రకటించారు. రాయదుర్గం పిఎస్ లో కేసు:

అక్రమ నిర్మాణం చేసి ఇద్దరి ప్రాణాలు పోవడానిని కారణమైన బిల్డర్ సాజిద్ ఖాన్ పై రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, శిధిలాలను రెండు రోజుల్లో తొలగిస్తామని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న పక్కనున్న నాలుగు అక్రమ నిర్మాణాలను కూడా వెంటనే కూల్చివేస్తామన్నారు. సీఎంసీ, హైడ్రా, టౌన్ ప్లానింగ్, పోలీసుల సహాయంతో అంజయ్యనగర్‌లోని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అన్ని భవనాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సీఎంసీ కమిషనర్ సృజనా మాట్లాడుతూ గతంలోనే ఈ భవనాన్ని సీజ్ చేశామని, అయితే అధికారుల కళ్ళుగప్పి గత రెండు రోజుల నుంచి రాత్రికి రాత్రే పనులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కమిషనర్ సృజనా తెలిపారు. బిల్డర్ పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ స్పందిస్తూ గతంలో సిద్ధిఖ్ నగర్‌లో భవనం కూలినప్పుడే అధికారులను హెచ్చరించామని, అయితే బిల్డర్లు కోర్టులకు వెళ్లి 'స్టేటస్ కో' ఉత్తర్వులు తేవడం వల్ల కూల్చివేతలు ఆగిపోయాయని చెప్పారు ఇకపై ఎలాంటి అక్రమ నిర్మాణాలపైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, అక్రమార్కుల ఆట కట్టిస్తామని చెప్పారు.



కూలిపోయిన భవనం నిర్మిస్తున్న బిల్డర్ సాజిద్ ఖాన్ ఫోటో..



సంఘటన స్థలంలో ప్రమాద ఘటన విషయాన్ని అడిగి తెలుసుకుంటున్న బిజెపి నాయకులు రవికుమార్ యాదవ్

అధికారుల మామూళ్ల కక్కుర్తికి, రాజకీయ అండదండలతో చెలరేగిపోతున్న అక్రమ అర్బన్ మాఫియాకి ఇకనైనా చరమగీతం పాడుతారో లేక మరో ఇద్దరి ప్రాణాలు పోయేదాకా నిద్రపోతారో వేచి చూడాల్సిందే!

**అంజయ్య నగర్‌లో భవనం కూలి ఇద్దరు కూలీలు మృతి**

అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు రవికుమార్ యాదవ్

గచ్చిబౌలి అంజయ్య నగర్ కాలనీలో కేవలం 50 గజాల స్థలంలో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన ఏడు అంతస్తుల భవనం ఒక్కసారిగా కూలిపడి పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై పడటంతో ముగ్గురు మధ్యప్రదేశ్ కు చెందిన వలస కార్మికులు ఉమేష్, మోహబాత్ దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన స్థలాన్ని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ వెంటనే సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల లంచగొండితనం, అధికార పార్టీ నాయకుల అండదండల వల్లే ఇలాంటి అక్రమ, నాణ్యత లేని కట్టడాలు వెలుస్తున్నాయని మండిపడ్డారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం చెల్లించాలని, గాయపడిన వారికి మెరుగైన ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఘటనకు కారణమైన బిల్డర్లు, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించిన అవినీతి అధికారులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

**అక్రమ నిర్మాణాలపై చర్య తీసుకోవాలి**

హైడ్రా, సీఎంసీ అధికారులు తక్షణమే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివే యాలని డిమాండ్ చేశారు.

ఇరుకైన సందుల్లో అనధికారిక భవనాల వల్ల డ్రైనేజీ పొంగిపొర్లుతోందని, కనీసం వాటర్ ట్యాంకర్లు లేదా అత్యవసర వాహనాలు వెళ్లే పరిస్థితి కూడా లేదని రవికుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు రవి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, నాయకులు మన్యం కొండ సాగర్, ధనరాజ్, సరోజ రెడ్డి, ఆమని, మల్లికార్జున్ , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యానికి రెక్కలు

## కిలోకు రూ.15కు కొనుగోలు.. రూ.28 చొప్పున విక్రయం

## జిల్లా కేంద్రం, మండలాలలో జోరుగా అక్రమ దందా

## లక్షలు సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు

## రాష్ట్రం దాటి వెళ్తున్న పేదల బియ్యం

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు22 (ప్రభాత ఉదయం)**

నిరుపేదల ఆకలి తీర్చాల్సిన సన్నబియ్యం పక్కదారి పడుతోంది. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఈ బియ్యానికి కర్ణాటకలో మంచి డిమాండ్ ఉంది. దీనికి తోడు జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలో పలు రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. దీంతో కొంతమంది ముఠాగా ఏర్పడి దందాకు తెరలేపారు. లబ్ధిదారులకు కిలోకు రూ.15 చొప్పున చెల్లించి, రూ.28 లెక్కన విక్రయిస్తున్నారు. ఈక్రమంలో పెద్ద మొత్తంలో సొమ్ము చేతులు మారుతోంది. అక్రమార్కులు రేషన్ డీలర్ లు, లబ్ధిదారుల సేకరించిన రేషన్ బియ్యాన్ని ముందుగా జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో డంప్ చేసి అక్కడ నుంచి గట్టు, కేటిదొడ్డి మండలాల మీదుగా కర్ణాటకకు తరలిస్తున్నారు. మరోవైపు రైసు మిల్లులకు ఇచ్చిన ధాన్యం ద్వారా ఇచ్చే సీఎంఆర్ వడ్లను మిల్లర్లు ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలించి ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారు. సీఎంఆర్ బియ్యాన్ని భర్తీ చేసేందుకు రైస్ మిల్లర్లు రేషన్ బియ్యాన్ని సేకరించి ఎఫ్‌సీఐకి తరలిస్తున్నారు. రెండు చేతులా, రెండు వైపులా దండుకుంటున్నారు. రేషన్ బియ్యాన్ని కొందరు వ్యాపారులు మిల్లుల్లో రీసైక్లింగ్ చేసి ఎఫ్‌సీఐకి ఇచ్చే అక్రమ దందా ప్రధానంగా జిల్లా కేంద్రంగా నిరాటంకంగా కొనసాగుతోంది. ఈ వ్యాపారులకు కొందరు అధికారుల సహకారం లభిస్తుండంతో దందా భారీస్థాయిలో జరుగుతుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.




**లబ్దిదారుల నుంచి మిల్లు వరకు...**

అక్రమ దందా సాగించేందుకు కొంతమంది మిల్లర్లు, వ్యాపారులు.. పల్లె నుంచి మిల్లు వరకు ఒక చైన్ ఏర్పాటు చేసుకున్నారు. జిల్లాలోని కొంతమంది అక్రమార్కులు గ్రామాల్లో బైక్‌లపై తిరిగి. సదరు వ్యక్తులు బైక్‌లు, ఆటోలపై తిరిగి ఒకవైపు రేషన్ కార్డుదారుల నుంచి, అలాగే రేషన్ దుకాణాలనుంచి కిలోకు రూ.15 చెల్లించి సన్నబియ్యం సేకరిస్తున్నారు. ఇవే బియ్యాన్ని సదరు వ్యక్తులు మిల్లర్లు, వ్యాపారులకు కిలోకు రూ.30 చొప్పున విక్రయిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ వ్యవహారమంతా పకడ్బందీగా నడుస్తున్నది. అందుకోసం పలువురు రేషన్ డీలర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారు. పట్టణాలు,గ్రామాలలో సేకరించిన బియ్యాన్ని ముందుగా వేర్వేరు ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారు. ఆ తర్వాత బొలేరో వాహనాలో వివిధ మార్గాల ద్వారా మిల్లులకు తరలిస్తునారు. గత సంవత్సరం వానకాలం, యాసంగి సీజన్ లో ప్రభుత్వం ఆయా మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ ధాన్యంను కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు తరలించి ఎక్కువ రేట్ లో అమ్ముకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటి స్థానంలో సన్న వడ్లను కొనుగోలు చేసి మర ఆడించి ఎఫ్ సీఐ కి రేషన్ బియ్యం అప్పజెప్పుతున్నారు. మరి కొందరు మిల్లర్లు ఏకంగా లబ్ధిదారుల నుంచి సేకరించిన రేషన్ బియ్యాని రూ.30 కొనుగోలు చేసి ఎఫ్ సీఐకి అప్పజెప్పుతున్నారు. నిజానికి సన్నబియ్యం దందాను అరికట్టాల్సిన అధికార యంత్రాగం నిద్ర పోతున్నదనే విమర్శలతోపాటు అక్రమాలకు పూర్తిగా సహకరిస్తుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బహిరంగానే రేషన్ బియ్యం దందా నడుస్తున్న అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**విచిత్రంగా అధికారుల వైఖరి**

పేదల బియ్యం దందా వ్యవహారంలో రెవెన్యూ, పోలీసు అధికారుల వైఖరి విచిత్రంగా ఉంటోంది. కిరాణ షాపులో చిన్న ప్యాకేట్ లభిస్తే పట్టుకుని జైలుకు పంపించే అధికారులు రేషన్ బియ్యం దందాపై ద్వంద వైఖరిని అవలంభిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. భారీ ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడినా నామ మాత్రపు కేసులు నమోదు చేసి వదిలేస్తున్నారు.

**అడ్డుకోవాల్సిన అధికారుల నిర్లక్ష్యం వల్లే..!**

రేషన్ బియ్యం దందాను అరికట్టడంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, పోలీసు శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారు పట్టించుకోకపోవడం వల్లే బియ్యం దందా సాగుతోందనే విమర్శలొస్తున్నాయి. రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సందర్భాల్లోనూ నామమాత్ర కేసులు నమోదు చేస్తున్నారు. 10 నుంచి 30 క్వింటాళ్ల పట్టుకొని మురిసిపోతున్నారు తప్పితే.. అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోవడం లేదు. టాస్క్‌ఫోర్స్, నిఘా బృందాల పనితీరేమీ కన్పించడం లేదు.



# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 71వ పుట్టినరోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజక వర్గం, కెపిహెచ్బి కాలని 9 వ ఫేస్ లో మెగా అభిమానులు మహేష్, శేషాద్రి నాయుడు ఆధ్వర్యంలో అందరివాడు పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మరెడి ప్రేమ కుమార్ పాల్గొని మెగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిరంజీవి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయుకులు కొల్లా శంకర్, వేముల మహేష్, పోలేబోయిన శ్రీనివాస్, అశోక్, మాదాసు గంగాధర్, మెగా స్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.



# మూసాపేట్ హెచ్.పి రోడ్డు భూములను 22-ఏ నుండి తొలగించాలి

## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి వినతిపత్రం

**కూకట్ పల్లి, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ పటేల్ నగర్ (హెచ్.పి రోడ్డు) ప్రాంతంలోని తమ భూములను 22-ఏ (నిషేధిత జాబితా) నుండి తొలగించాలని కోరుతూ మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక నివాసితులు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. మూసాపేట్ పటేల్ నగర్ (హెచ్.పి రోడ్డు) లో అనేక సంవత్సరాల క్రితం పట్టా భూములు కొనుగోలు చేసి నివాసం ఏర్పాటు చేసుకున్న ఇళ్ళను 22-ఏ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు, బ్యాంక్ రుణాలు, నిర్మాణ అనుమతులు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రావణ్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూములకు సంబంధించిన అన్ని రకాల హక్కు పత్రాలు స్థానికుల వద్ద ఉన్నాయని, వీటిని పరిశీలించి తక్షణమే 22-ఏ నుండి తొలగించేలా సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తూము జగదీష్, తూము మల్లేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, ఆంజనేయులు ,రాకేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# స్వయంకృషితో మెట్టు మెట్టు ఎదిగి మెగాస్టార్‌గా నిలిచిన చిరంజీవిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

**కూకట్‌పల్లి, ఆగస్టు 22 (ప్రభాత ఉదయం)**

చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి రమ్య గ్రౌండ్‌లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు మెగా బ్లడ్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ.. మహామహులైన ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి దిగ్గజాలు సినీ రంగాన్ని ఏలుతున్న సమయంలో చిరంజీవి తన స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ, తన ప్రత్యేకమైన నటనతో తెలుగు సినీ పరిశ్రమలో కొత్త ఒరవడిని సృష్టించారని అన్నారు. చిరంజీవి ని కేవలం ఒక నటుడిగా మాత్రమే చూడకూడదని, ఆయన చేసిన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా అనేకమందికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడిన ఘనత చిరంజీవి కి దక్కుతుందని తెలిపారు. ఎటువంటి సినీ నేపథ్యం లేకుండా తన ప్రతిభ, కృషి, పట్టుదలతో అగ్ర నటుడిగా ఎదిగి మెగాస్టార్‌గా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న చిరంజీవి జీవిత ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బండి రమేష్ పేర్కొన్నారు. ఆయన సినీ రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా కూడా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమాన సంఘాలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గంధం రాజు, రంగమోహన్, సాయిబాబా చౌదరి, అరవింద్ రెడ్డి, తూము మనోజ్, ఎల్. రాజా, నళిని కాంత్, శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాస్, మస్తాన్ రెడ్డి, శివ చౌదరి, హరి ప్రసాద్ నాయుడు, గోపాల్ చౌదరి, కామినేని వాసు, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వయస్సుల వారికి ఫిజికల్ లిటరసీని అందించడమే లక్ష్యం

**యువతతో పాటు చిన్నారులు, వృద్ధులు కూడా శారీరక చైతన్యాన్ని పెంపొందించుకోవాలి.**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22(ప్రభాత ఉదయం)**




తెలంగాణలో అన్ని వయస్సుల ప్రజలకు 100 శాతం ఫిజికల్ లిటరసీ అందించడమే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (వైజుయూఖ) లక్ష్యమని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ తెలిపారు.జిల్లా స్థాయిలో ఫిజికల్ లిటరసీ కార్యక్రమం అమలుపై యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో, ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ సహకారంతో శనివారం రాష్ట్ర స్థాయి వర్చువల్ ఓరియంటేషన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ మాట్లాడుతూ ఫిజికల్ లిటరసీ అనేది కేవలం యువత క్రీడల్లో పాల్గొనేందుకు మాత్రమే ఉద్దేశించినది కాదని, చిన్నారులు, యువత, వృద్ధులు సహా అన్ని వయస్సుల వారు శారీరక చైతన్యాన్ని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకునేలా చేయడమే యూనివర్సిటీ లక్ష్యమని తెలిపారు. ఆధునిక క్రీడలతో పాటు గ్రామస్థాయిలో సాంప్రదాయ క్రీడలను కూడ ప్రోత్సహించి, ప్రజల్లో శారీరక చైతన్యాన్ని పెంపొందించాలని సూచించారు. ఫిజికల్ లిటరసీని అంతర్జాతీయ స్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్‌తో యూనివర్సిటీ భాగస్వామ్యం చేసుకుందని తెలిపారు.ప్రతి జిల్లాలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారులు సమన్వయంతో అన్ని వయస్సుల ప్రజలకు ఫిజికల్ లిటరసీని చేరువ చేసేలా కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని వైస్ ఛాన్సలర్ సూచించారు. జిల్లా స్థాయి ఫిజికల్ లిటరసీ కోఆర్డినేటర్లు కీలక పాత్ర పోషిస్తూ జిల్లా కలెక్టర్, సామాజిక ప్రభావశీలులు, వివిధ ప్రచార కార్యక్రమాలతో సమన్వయం చేసుకోవాలని, అవసరమైన డేటాబేస్‌ను రూపొందించుకుని వనరుల వ్యక్తులుగా వ్యవహరించాలని తెలిపారు.ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ గవర్నెన్స్ ఌ హెచ్‌ఆర్ ప్రతినిధి అమిత్ మాలిక్ మాట్లాడుతూ ఇప్పటివరకు 50 దేశాల్లో ఫిజికల్ లిటరసీ కార్యక్రమాన్ని స్వీకరించినట్లు తెలిపారు. ఫిజికల్ లిటరసీ అనేది శరీరం, మనస్సు, హృదయం సమన్వయంతో కూడిన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ మూడు అంశాలే ప్రతి వ్యక్తి ఫిజికల్ లిటరసీ ప్రయాణానికి పునాదులని వివరించారు. ఫిజికల్ లిటరసీ అనేది కేవలం యువతకు సంబంధించిన క్రీడా కార్యకలాపం కాదని, అన్ని వయస్సుల వారు ప్రతిరోజూ చురుకుగా ఉండి తమ శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవసరమైన జీవన విధానమని అమిత్ మాలిక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, శ్రీమతి ఎస్. స్వర్ణలత, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి జి. శాంతి శ్రీ తదితరులు పాల్గొన్నారు.



## పల్లె సంస్కృతి జానపద కళలను కాపాడుకోవాలి

**గురుకుల ప్రిన్సిపాల్ బొల్లా స్రవంతి**

**పటాన్ చెరు, ఆగస్టు 22(ప్రభాత ఉదయం)**

పటాన్ చెరు మండలంలోని చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల, మహాత్మ జ్యోతిబాపూలే, గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులు తెలుగు జట్టు కృత్యంలో భాగంగా ప్రపంచం జానపద దినోత్సవం, పురస్కరించుకొని గ్రామాలలోని సాంప్రదాయం సంస్కృతి, వేడుకలు, క్రీడా వినోదాల గురించి వివిధ వేషధారణలతో గ్రామంలో జరిగే వేడుకల గురించి, సంస్కృతి గురించి కళారూపంలో ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధి గురుకుల ప్రిన్సిపాల్ బొల్లా స్రవంతి, ఏటీపీ అనిల్ కుమార్, రేఖ లక్ష్మి,అధ్యాపకులు దేవయ్య,హుస్సేన్, రాజస్వామి,పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ.. గ్రామీణ ఉండే ప్రాంతాలలో ఆటలు పాటలు ఈ రోజుల్లో దాదాపుగా కనుమరుగైనాయి. ఈ నేపథ్యంలో శారీరక, మానసిక వికాసానికి దోహదపడే ఆటలు, వినోదాల గురించి, విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆటపాటలు మన సంస్కృతిలో భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు, దేవులపల్లి రమేశ్,విజయ్ కుమార్, నాగరాజు, నగేష్, విద్యార్థులు, సాయికిరణ్, శివ సాయి రెడ్డి, మణీత్, దిలీప్, అనిల్, గణేష్, రామ్ చరణ్, యోగేష్,లక్ష్మణ్, అరవింద్, షాద్రాక్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**నోటీసుల జారీ, విచారణకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలి:మల్దకల్ తాసిల్దార్ ఝాన్సీ రాణి**

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు22(ప్రభాత ఉదయం)**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తాసిల్దార్ ఝాన్సీ రాణి బి ఎల్ ఓ లను ఆదేశించారు.శనివారం తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై పలు సూచనలు చేశారు. మ్యాపింగ్ కాని, వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు సంబంధించిన నోటీసులను సంబంధిత ఓటర్లకు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు. నోటీసులు అందించిన అనంతరం విచారణకు సంబంధించి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్ణీత గడువులోగా విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. మండలంలో 1457 మందికి నోటీసులు అందజేయాల్సి ఉందని వారికి గల 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి చూపి వారి మ్యాపింగ్ జరిగేలా చూడాలన్నారు.ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరించి రికార్డుల్లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈనెల 28 నుండి సెప్టెంబర్ 8 వరకు హియరింగ్ ఉంటుందని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత బిఎల్ఓ ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని మ్యాపింగ్ కొరకు అప్లోడ్ చేసి వారి ఓటు కోల్పోకుండా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ ఏ ఆర్ ఓ ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి బిఎల్వోలు బిఎల్ఏలు జిపిఓ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో అందని ద్రాక్షలా మారిన వైద్యం

**ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన.. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లిన అందని వైద్యం**

**ప్రాణాలకు వెలకడుతున్న ఆసుపత్రి యజమాన్యాలు**

**వైద్యుల నిర్లక్ష్యంతో మూడు నెలల చిన్నారి మృతి:**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22(ప్రభాత ఉదయం)**

వైద్యుల నిర్లక్ష్యంతోనే మూడు నెలల చిన్నారి మృతి చెందిన కుటుంబ సభ్యులు ఆరోపించారు. బాధితులు , స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గద్వాల మండలం చేనుగొనిపల్లి గ్రామానికి చెందిన హరీష్, శ్రావణి దంపతుల మూడు నెలల చిన్నారికి గురువారంరోజు వాంతులు రాగ గద్వాల లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు చిన్నారికి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం ఇంటికి తీసుకెళ్లారు. శుక్రవారం మళ్లీ వాంతులు చేయడంతో అదే ఆసుపత్రికి తీసుకెళ్లారు. వాంతులతో పాటు ఆయసం రావడంతో డాక్టర్లు గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడి తీసుకెళ్లగా పాప మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. అయితే, గద్వాలలోని ప్రైవేటు ఆసుపత్రిలో డాక్టర్లు నిర్లక్ష్యం గా వ్యవహరించడంతోనే చిన్నారి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. పాప మృతికి కారణమైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మృతదేహంతో హాస్పిటల్ ఎదుట ఆందోళన చేశారు. ఆసుపత్రి యాజమాన్యం తీరుపై మండిపడుతూ, భాదిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు, బంధువులు డిమాండ్ చేశారు.




## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 27న ఇందిరా పార్క్ వద్ద టి జి ఈ జె ఏ సి ధర్నా

**హైదరాబాద్, ఆగస్టు 22(ప్రభాత ఉదయం)**

ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టి జి ఈ జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా శాఖ పిలుపునిచ్చింది.శనివారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల భవన్‌లో హైదరాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్, కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ మాట్లాడుతూ... హైదరాబాద్ జిల్లా పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు ఆగస్టు 27న జరిగే నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.ఉద్యోగుల హక్కులు, ఆర్థిక ప్రయోజనాలు, పెన్షన్ భద్రత, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, వివిధ శాఖల ఉద్యోగులను సమన్వయం చేయడం, విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

**ప్రధాన డిమాండ్లు:**

– 2వ పి ఆర్ సిని వెంటనే అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న 6 విడతల డి ఏ, డి ఆర్ లను వెంటనే విడుదల చేయాలి. సిపిఎస్‌ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలి. నూతన ఈ హెచ్ ఎస్ ను సమర్థవంతంగా అమలు చేయాలి. జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న అన్ని ప్రాంతీయ ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పని విధానాన్ని వర్తింపజేయాలి. టి జి ఓ హైదరాబాద్ జిల్లా వార్షిక మెంబర్‌షిప్ డ్రైవ్--2026ను విజయవంతం చేయాలి. హైదరాబాద్ జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ఆగస్టు 27న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు భారీ సంఖ్యలో హాజరై, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సంఘీభావంగా నిలవాలని టి జి ఓ హైదరాబాద్ జిల్లా శాఖ కోరింది.ఈ సమావేశంలో జి. ఆశన్న, ఎన్.జి.ఎల్. రెడ్డి, వెంకటరమణ, డాక్టర్ ఎం. సురేందర్, ఎ. రాజేందర్, ఎం. శ్రీనివాసులు,రాధాకృష్ణ, డాక్టర్ సునీత జోషి, జి. ప్రభాకర్, విద్యాసాగర్, పేరయ్య, డాక్టర్ బి. కుమార్, డాక్టర్ జి. గాయత్రీ దేవి, వి. స్వప్నిల్, చాంద్ బాషా, గౌస్, షౌకత్ హుస్సేన్, ఎం. రవీందర్, వివేకానంద రెడ్డి, బి. జ్యోతి, టి.వి. సరస్వతి, డాక్టర్ వి. సాయిబాబా, జి.ఎస్. చంద్రజ్యోతి, పూనం పాల్గొన్నారు.




## యువత ప్రభుత్వ యువజన, సంక్షేమ పథకాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు22(ప్రభాత ఉదయం)**

మేరా యువ భారత్ ఆధ్వర్యంలో గొనుపాడు గ్రామం లో యువతలో నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం , సామాజిక బాధ్యతను పెంపొందించే ఉద్దేశంతో యూత్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మై భారత్ ప్రోగ్రాంకోఆర్డినేటర్ నాగరాజు నిర్వహించడం జరిగింది.మై భారత్ ప్రోగ్రాంకోఆర్డినేటర్ నాగరాజు మాట్లాడుతూ యువతకు ప్రభుత్వ యువజన సంక్షేమ పథకాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. అలాగే సమాజ అభివృద్ధిలో యువత పాత్ర, దేశ నిర్మాణంలో యువత బాధ్యత, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. యువత తమ ప్రతిభను గుర్తించి, నైపుణ్యాలను పెంపొందించుకుని సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## హైదర్గూడలో విద్యుత్ హైటెన్షన్ వైర్లకు షాక్

**పూల వ్యాపారికి తీవ్ర అస్వస్థత..**

**రాజేంద్రనగర్,ఆగస్టు22(ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ హైదర్‌గూడలో హైటెన్షన్ విద్యుత్ వైర్ల కారణంగా విద్యుత్ షాక్‌కు గురై పూలు విక్రయిస్తున్న తిమ్మారెడ్డి అనే వ్యక్తి ఒక్కసారిగా స్పృహతప్పి పడిపోయాడు. హైటెన్షన్ వైర్లకు సమీపంలో విద్యుత్ స్తంభం ఉండటంతో ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని స్థానికులు తెలిపారు.పూలు విక్రయిస్తున్న సమయంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగలడంతో తిమ్మారెడ్డి అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు.వెంటనే గమనించిన స్థానికులు అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.ఘటనపై స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.విద్యుత్ సరఫరాను నిలిపివేసి షార్ట్‌సర్క్యూట్ ఎక్కడ జరిగిందనే అంశంపై పరిశీలన చేపట్టారు.స్థానికుల ఫిర్యాదుపై విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి,పెద్ద ప్రమాదం జరగకముందే చర్యలు చేపడుతున్నారని చేవెళ్ల నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మల్లారెడ్డి తెలిపారు.హైటెన్షన్ వైర్ల సమీపంలో ఉన్న ప్రమాదకర పరిస్థితులను వెంటనే తొలగించి,ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విద్యుత్ శాఖ అధికారులను కోరారు.

## అడవి పంది అడ్డువచ్చి ద్విచక్రవాహనదారుడికి తీవ్ర గాయాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు 22(ప్రభాత ఉదయం)**



అడవి పంది అడ్డురావడంతో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడిన సంఘటన గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ధరూర్ మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన విశ్వనాథ్ శుక్రవారం తన వ్యక్తిగత పనులపై గద్వాలకు బైక్‌పై వచ్చాడు. పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా, గోనుపాడు గ్రామ శివారులోని పొలాల వద్ద సమీపం నుండి ఒక అడవి పంది వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్ పైనుంచి కిందపడటంతో విశ్వనాథ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బాధితుడిని చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, బైక్ ఢీకొన్న తీవ్రతకు అడవి పంది అక్కడికక్కడే మృతి చెందింది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608